## 2. యేసుప్రభువును వెంబడించుటకు తీర్మానించుకొనిన ప్రార్థన :

*సర్వోన్నతుడైన, సృష్టికర్తయైన, ఏకైక దేవుని యందు నేను నమ్మికయుంచి యున్నాను.*

*దేవుళ్లు అని పిలువబడే వారందరిని తిరస్కరించుచున్నాను.*
*దేవుని యెదుట మనుష్యుని యెదుట పాపము చేసానని ఒప్పుకొనుచున్నాను. ఈ విషయములో దేవునికి అవిధేయుడుగాను, ఆయన శాసనములను ధిక్కరించి తిరుగుబాటు చేసాను.*

*నా పాపములనుండి నేను విడుదల పొందలేను.*

*యేసే క్రీస్తని, పునరుత్థానుడైన దేవుని కుమారుడని నమ్ముచున్నాను. ఆయన సిలువపై నా స్థానములో మరణించాడు, మరియు నా పాపముల కొరకైన తీర్పును ఆయన భరించాడు. నా కొరకు ఆయన మృతులలో నుండి లేచాడు.*
*నా పాపములనుండి నేను మళ్లాను.*

*సిలువ మీద యేసు జయించిన పాపక్షమాపణ వరమును కోరాము.*

*నేను క్షమాపణ వరమును పొందాను.*

*దేవుడు నాతండ్రిగా ఎన్నుకున్నాను, ఆయనవాడుగా ఉండుటకు ఇష్టపడుచున్నాను.*

*నిత్యజీవమనే వరమును వెదుకుచున్నాను.*

*క్రీస్తుకు నా జీవిత అధికారమును అప్పగించుచున్నాను, మరియు ఆయన నా జీవితమునకు ప్రభువుగా ఈ దినమునుండి ఏలుటకు*

అంగీకరించుచున్నాను.
నేను ఇతర అన్ని ఆధ్యాత్మిక సంబంధాలను విడిచిపెడుతున్నాను. ప్రత్యేకంగ  షాహద మరియు దాని నియమములను విడిచిపెడుతున్నాను.

సాతాను మరియు సమస్త దుష్టత్వమును విడిచిపెడుతున్నాను. దుష్టశక్తులు లేదా దుష్ట మార్గములతో నేను చేసిన అన్ని భక్తిహీన ఒప్పందాలను విరగగొడుతున్నాను.

నామీద అన్యాయమైన అధికారాన్ని కలిగి ఉన్న ఇతరులతో నేను అన్ని భక్తిహీన సంబంధాలను విడిచిపెడుతున్నాను.

నా తరుపున నా పితరులు చేసిన ఒప్పందాలన్నిటింటిని నేను విడిచిపెడుతున్నాను.

దేవుని నుండి యేసుక్రీస్తు ద్వారా రాని ప్రతి భౌతిక లేక ఆత్మీయ సామర్ధ్యమును విడిచిపెడుతున్నాను.
వాగ్ధానము చేయబడిన పరిశుద్ధాత్మ వరమును కోరుకొనుచున్నాను.

తండ్రియైన దేవా నీకు మహిమ తెచ్చే విధముగా మాత్రమే నన్ను మార్చుము.

నాలో ఉన్న పరిశుద్ధాత్మ ఫలములతో నిన్ను ఘనపరచెదను, మరియు ఇతరులను ప్రేమించెదను.
మనుష్యుల యెదుటను మరియు ఆత్మీయ అధికారముల యెదుటను నేను క్రీస్తు ద్వారా దేవునికి కట్టుబడి ఆయనకు సమర్పించుకొంటూ ప్రకటన చేయుచున్నాను.

నేను పరలోక పౌరుడనని ప్రకటించుచున్నాను. దేవుడే నా సంరక్షకుడు.
పరిశుద్ధాత్మ దేవుని సహాయముతో  నా జీవిత కాలమంతయు క్రీస్తును మాత్రమే వెంబడించుటకు ఎన్నుకొని సమర్పించుకొనుచున్నాను.